19 నుంచి సీపీఐ మహాసభలు

నాగోలు: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కత్బుల్లాపూర్‌లో ఈనెల 19 నుంచి 22 వరకు రాష్ట్ర సీపీఐ నాలుగో మహాసభలు నిర్వహించనున్నట్లు మేడ్చల్ జిల్లా సీపీఐ నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ తెలిపారు. నాగోలు ఎస్‌ఏ డాంగే భవన్‌లో మహాసభల పోస్టరును బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, విద్యార్థులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఉడుతల మల్లేశ్, వెంకటేశ్వర్లు, శివకుమార్, కార్తీక్, సీహెచ్ ఈశ్వర్, పీ మధు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

చాదర్‌ఘాట్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉద్యోగులు నషా ముక్త్ భారత్ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బుధవారం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ.. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని, కుటుంబ వ్యవస్థ కూడా స్థిమితంగా ఉంటుందన్నారు. డ్రగ్స్‌ను దేశం నుంచి పారదోయాలని అందుకు సమన్వయంతో ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ జీఎం ప్రభంజన్‌రెడ్డి, పీడీ అరుణ, కార్పొరేషన్, డైరెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మత్తు పదార్థల నివారణ అందరి బాధ్యత

చంచల్‌గూడ: డ్రగ్స్, మత్తు పదార్థాల నివారణ బాధ్యత అందరిపైన ఉందని చావణీ తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ పేర్కొన్నారు. విద్యార్థులతో బుధవారం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డా. ఖబ్బాఖాన్, వైద్య సిబ్బంది రాజేశ్, విజయ్, ఫరీస్, వార్డెన్ హకీం, గౌసుద్దీన్ తదితరులు ఉన్నారు.

ఫుట్‌పాత్ పనులు ప్రారంభం



సైదాబాద్: వాణీనగర్ కాలనీలో నిర్మించనున్న ఫుట్‌పాత్ పనులను ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి హైదరాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కోట్ల శ్రీనివాస్, కాలనీవాసులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం కాలనీ పార్కులో వారు మొక్కలు నాటారు. అదేవిధంగా పూర్ణోదయాకాలనీ పార్కు ప్రహరీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, విశాల్, రాజేందర్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ఫిజియోథెరపి యూనిట్ల ప్రారంభం



వనస్థలిపురం: ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహేశ్వరం, వనస్థలిపురం ఏరియాసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజియోథెరపి యూనిట్లను ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు డా.నాగేందర్, డా.కృష్ణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్ట్రోక్, పోస్ట్ సర్జరీ, దీర్ఘకాలిక కీళ్ల నొప్పుల చికిత్సకు ఫిజియోథెరపి యూనిట్లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి

హస్తినాపురం: పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నానని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. అర్బన్ బయోడైవర్సరీ నిధులు రూ. 22 లక్షలతో భీమానగర్‌కాలనీలోని పార్కులో పలు అభివృద్ధి పనులను కాలనీవాసులతో కలిసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేశ్, నర్సింహరెడ్డి, కృష్ణ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

నాగోలు: యువతి అదృశ్యమైన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైపురికాలనీ శ్రీసాయినగర్ కాలనీలో నివాసం ఉండే శ్రీవర్ష (19) నాగోలు మమతనగర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో పని చేస్తున్నది. అందులోనే దినేష్ అనే మేనేజర్‌తో పరిచయం ఏర్పడింది. ఈనెల 13న శ్రీవర్షను కార్యాలయానికి రావాలని దినేష్ ఫోన్ చేశాడు. దీంతో శ్రీవర్ష తన తల్లి అరుణను తీసుకుని వెళ్లింది. యువతి కార్యాలయం నుంచి కిందకు దిగి మళ్లీ బయటకు పోయింది. తర్వాత ఎంతకు తిరిగి రాకపోవడంతో తల్లి కిందకు దిగి వెతికింది. చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికినా కానీ ఫలితం లేకపోవడంతో తల్లి అరుణ బుధవారం నాగోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది

వాన..వరద

ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో జనం అవస్థలు

- మలక్‌పేట్‌లో ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది
- జలమయంగా రహదారులు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు

రోజంతా ముసురు.. కురుస్తున్న వర్షంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఓ వైపు ప్రధాన రోడ్లు జలమయంగా మారగా.. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి.దీంతో అటు వాహనదారులు.. ఇటు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. –దిల్‌సుఖ్‌నగర్



- మలక్‌పేట్‌జోన్ పరిధిలో కురిసిన వర్షానికి పలు కాలనీలు, బస్తీలు, ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. అలాగే డ్రైనేజీలు పొంగిపొర్లాయి. మలక్‌పేట్, చాదర్‌ఘాట్, దిల్‌సుఖ్‌నగర్ తదితర ప్రాంతాల్లోని ప్రధాన రోడ్లుపై ట్రాఫిక్ స్తంభించింది.
- తెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పాటు పైనుంచి వస్తున్న వరదతో మలక్‌పేట్‌లోని మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో బ్రిడ్జిపై నుంచి రాకపోకలు నిలిపిశారు. అంతేగాకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు మూసీ తీరవాసులను అప్రమత్తం చేశారు.
- దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, అక్బర్‌బాగ్, ఓల్డ్ మలక్‌పేట్, మున్సిపల్ కాలనీ, పద్మనగర్, కాలడేర, మలక్‌పేట్ రైల్వే బ్రిడ్జి, అజంపురా, సైదాబాద్, సరూర్‌నగర్, ఆర్‌కేపురం, ఐఎస్ సదన్ తదితర ప్రాంతాల్లోని లోతట్టు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రాంతాల్లోని నాలాలు పూర్తిగా పూడుకుపోయి మురుగునీరంతా రోడ్లపై కాలనీల్లో ప్రవహిస్తోంది. నాలాల్లోని పూడికతీత పనులు ఎప్పటికప్పుడు చేపట్టకపోవడంతోనే వరద సరిగా ప్రవహించలేక కాలనీలు, బస్తీలను ముంచెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొంగుతున్న డ్రైనేజీలు

మలక్‌పేట్, ఎన్‌టీఆర్‌నగర్, అల్కాపురి, భగత్‌సింగ్‌నగర్, ఓల్డ్‌మలక్‌పేట్, తీగలగూడ తదితర కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపై పారుతున్న మురుగుతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వర్షానికి లోతట్టు కాలనీల ప్రజలు, మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలు ముంపు సమస్యతో భయందోళన చెందుతున్నారు. మలక్‌పేట్‌లోని మూసీ లోతట్టు కాలనీల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యటించి అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు సూచించారు.


మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద నిలిపేసిన రాకపోకలు

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

చాదర్‌ఘాట్: ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో నివసిస్తున్న సింధు సూర్యాన్ (45) ద్విచక్ర వాహనంపై మలక్‌పేట పల్టన్ వైపు వెళ్తున్నది. మలక్‌పేట ఫ్లైఓవర్ వద్ద అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు బస్సు డ్రైవర్ వెంకటేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి ఆధ్వర్యంలో చాదర్‌ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


సింధు (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో యువకుడు ..

హస్తినాపురం: టిప్పర్‌ను ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్‌నగర్ రాఘవేంద్రకాలనీకి చెందిన సూదుల వెంకటఅరుణ్ (35), దంతూరి అజయ్ బైక్‌పై హయత్‌నగ్ నుంచి ఎల్‌బీనగర్ వైపు వెళ్తున్నారు. హైకోర్టు కాలనీదగ్గర ముందు వెళ్తున్న టిప్పర్ డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేకులు వేయగా వారు అదుపుతప్పి టిప్పర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో అరుణ్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అజయ్ తీవ్రంగా గాయపడడంతో చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌ల్లో కూరగాయల ధరల వివరాలు. టమాట రూ.37, వంకాయ 23, బెండ 45, పచ్చిమిర్చి 40, కాకరకాయ 26, బీరకాయ 38, కాలీఫ్లవర్ 18, క్యాబేజీ 13, క్యారెట్ 45, దొండ 23, ఆలుగడ్డ 23, ఉల్లిగడ్డ 20, గోకరకాయ 28, దోసకాయ 15, సొరకాయ 11, పొట్లకాయ 18, అరటికాయ 10, చిక్కుడుకాయ 50, చామగడ్డ 23, మునగ 23 ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు అమల్లో ఉంటాయి.

ఎమ్మెల్యే పరామర్శ


వెంకటేశ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: అగ్ని ప్రమాదానికి గురై హయత్‌నగర్‌లోని సన్‌రైజ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి ఆర్టీసీ సూపర్‌వైజర్స్‌కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్‌ను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా యువతి ఆత్మహత్య

పోలీసులకు ఫిర్యాదు చేసిన యువతి తండ్రి

హస్తినాపురం: బీఈడీ చదువుతున్న గిరిజన యువతి అనుమానాస్పదంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా రఘునాథపల్లి మండలం బాబోడి తండాకు చెందిన బానోతు కలియ రెండో కుమార్తె అఖిల వనస్థలిపురంలో వెంకటరమణకాలనీలోరి తన అక్క వాణి ఇంట్లో ఉంటోంది. ఈనెల 7న వాణి ఇంట్లో కిరాయి ఉండేవాళ్లు మీ చెల్లె అఖిల ఆత్యాహత్యాయత్నం చేసుకుందని వాణికి ఫోన్లో సమాచారం అందించారు. వాణి ఇంటికి వచ్చేలోగా ప్రియుడు రసూల్ అఖిలను ఆటోలో తీసుకెళ్తుండగా వాణి ఆటోను ఆపి నువ్వు ఎవరూ..? అని ప్రశ్నించగా రసూల్ పారిపోయాడు. వెంటనే వాణి అఖిలను హాస్పిటల్‌కు తీసుకెళ్లింది. అఖిల పరిస్థితి విషమంగా ఉందని ప్రియుడు రసూల్‌పై అనుమానం ఉందని తండ్రి బానోతు కలియ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రసూల్ లవ్ జిహాద్ పేరుతో తన కుమార్తెను ట్రాప్ చేసి హత్య ప్రయత్నం చేశాడని, కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

లింగోజిగూడ: ఏకధాటిగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి సూచించారు. వివిధ శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించి డివిజన్ పరిధిలో ముంపు ప్రాంతాలపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలాలు, డ్రైనేజీల్లో వరద నీరు సాఫీగా వెళ్లేలా చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌బీనగర్ సర్కిల్ డీసీ మల్లికార్జున్ రావు, ఈఈ కార్తీక్, డీఈ రవి చందు, ఏఎంహెచ్‌ఓ నగేశ్ నాయక్, ఏఈ కీర్తిరెడ్డి, జలమండలి డీజీఎం సన్నాసి రావు, మేనేజర్ పవిత్ర, ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లారెడ్డి, సరూర్‌నగర్ ఎస్‌ఐ లక్ష్మణ్, నాయకులు శ్రీధర్‌గౌడ్, రోహిత్, శ్రీనాథ్, ప్రవీణ్, నరేందర్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు


పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నాగోలు: వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలైన న్యూ సమతాపురి కాలనీ, గాయత్రీపురం, ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ, నాగేశ్వరరావు కాలనీ, బృందావన్ కాలనీల్లో బుధవారం పర్యటించారు. ప్రతిక్షణం జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులు వాళ్ల సిబ్బందిని అప్రపత్తంగా ఉంచాలని సూచించారు. న్యూ సమతాపురి కాలనీలో స్ట్రాం వాటర్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ షరీఫ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు హైడ్రా సిబ్బంది, ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ సభ్యులు, న్యూ సమతాపురి కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

నాగోలు: నాగోలు గ్రామంలోని అంబేడ్కర్ భవనం కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ నాగోలు తెలంగాణ అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు దప్పు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నిధుల నుంచి నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాల్‌కు జిమ్ సామన్లు ఇప్పిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దప్పు పోచయ్య, దప్పు విజయ్, దప్పు సాయిరాం, పిల్లయిపల్లి నర్సింహ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో సంఘం నాయకులు

ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు



చైతన్యపురి: సరూర్‌నగర్ లోతట్టు కాలనీల్లో శాశ్వతంగా ముంపు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సరూర్‌నగర్ చెరువు కట్ట వద్ద ఇటీవల నిర్మించిన టన్నెల్‌ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువు నుంచి బయటకు వచ్చే వరద కాలనీలను ముంచెత్తకుండా టన్నెలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు నిర్మించిన మూడో టన్నెల్ వల్ల చెరువు నీరు త్వరగా బయటకు వెళ్లే వీలుంటుందన్నారు. రానున్న రోజుల్లో న్యూ గడ్డిఅన్నారం కాలనీలో కూడా వరద నీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్, నాయకులు రవిముదిరాజ్, చాతిరి మధుసాగర్, విక్కి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ

వనస్థలిపురం: 'హర్ ఘర్ తిరంగా' లో భాగంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో నాగోల్ నుంచి వనస్థలిపురం వరకు బుధవారం తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన సభలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. యువతలో దేశభక్తి భావాన్ని నింపడం, జాతీయ ఐక్యతను బలపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు చింతల అరుణ, కళ్లెం నవజీవన్‌రెడ్డి, బద్దం ప్రేమహేశ్వర్‌రెడ్డి, నాయకోటి పవన్‌కుమార్, మొద్దు లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్‌రెడ్డి, ఎల్‌బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, శ్రీకాంత్, క్రాంతికుమార్‌గౌడ్, విష్ణువర్ధన్‌రావు, జయప్రకాశ్, మల్లేశ్‌గౌడ్, కిరణ్‌కుమార్, నవీన్‌యాదవ్, మహిళా మోర్చా, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, బీజేపీ నాయకులు

నాగోలు బీజేవైఎం ఆధ్వర్యంలో..

నాగోలు: నాగోలు బీజేవైఎం ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా'లో భాగంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్‌తో కలిసి బుధవారం జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అలాగే నాగోలు డివిజన్‌లో తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో..

మలక్‌పేట: భాగ్యనగర్ జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ కమలా హాస్పిటల్ నుంచి మూసారంబాగ్ టీ-జంక్షన్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీమధుసూదన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాశ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి సండడి సురేందర్ రెడ్డి, యువ మోర్చ అధ్యక్షుడు భరత్ హాజరయ్యారు. కార్యక్రమంలో మలక్‌పేట కన్వీనర్ గజానంద్, సురేందర్, దినేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి


నాగోలులో జాతీయ జెండాలు పంపిణీ చేస్తున్న దృశ్యం